# సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయం

**● బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్**

పద్మారావుగౌడ్‌ను సత్కరిస్తున్న ముఠా జైసింహ తదితరులు

కవాడిగూడ, ఏప్రిల్ 7: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ విజయం ఖాయమని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ ఆధ్వర్యంలో ఆరు డివిజన్ల అధ్యక్షులు పద్మారావుగౌడ్‌ను కలిసి ఘనంగా సత్కరించి, నియోజక వర్గంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం పద్మారావుగౌడ్ మాట్లాడుతూ.. ప్రజల్లో బీఆర్ఎస్‌పై పూర్తి నమ్మకం ఉందని, అందువల్లనే నగరంలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించామన్నారు. అదే స్ఫూర్తితో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్నాయని ఆరోపించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉన్నారని, వారికి వచ్చిన మెజారిటీ కంటే రెట్టింపుతో పార్లమెంట్ సీటును సైతం కైవసం చేసుకుంటామని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నదని, బీజేపీ మత తత్వం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ప్రయత్నిస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో భోలక్‌పూర్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, ముషీరాబాద్ అధ్యక్షుడు కొండా శ్రీధర్‌రెడ్డి, నాయకులు శివముదిరాజ్, రాజాదీన్‌దయాళ్‌రెడ్డి, సాయి, భీమ్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మారావుగౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

సికింద్రాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌కు ఆ పార్టీ అంబర్‌పేట నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆదివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పద్మారావు గౌడ్‌ను ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట టీఆర్ఎస్వీ నాయకుడు జేడీ రాహుల్ ఉన్నారు.

– అంబర్‌పేట, ఏప్రిల్ 7

## యాదాద్రి అఖిల భారత పద్మశాలి అన్నసత్రం అధ్యక్షుడిగా సుదర్శన్‌రావు

అంబర్‌పేట, ఏప్రిల్ 7: యాదాద్రి పుణ్య క్షేత్రం అఖిల భారత పద్మశాలి అన్నసత్రం అధ్యక్షుడిగా గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ప్రముఖ న్యాయవాదులు చిలివేరు చంద్రయ్య, బూరం శంకర్, బిట్ల ఉప్పలయ్య ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కత్తుల సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సత్రం అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తానని చెప్పారు.

## రైలులో నగలు చోరీ

కాచిగూడ, ఏప్రిల్ 7: అనంతపూర్ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికురాలి బంగారు ఆభరణాలను తస్కరించారు. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప తెలిపిన ప్రకారం.. కర్ణాటకకు చెందిన రాజేశ్ కూతురు టి.రమ్య(35) కాచిగూడకు రావడానికి అనంతపూర్ రైల్వేస్టేషన్‌లో రైలు ఎక్కుతుండగా దుండగులు 11 గ్రాముల బంగారు ఆభరణాలను దొంగిలించారు. ఆదివారం రాత్రి కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో రాజేశ్ ఫిర్యాదు చేశాడు.

## ప్రజల సహకారంతో విజయం సాధిస్తా..

**● బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్**

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను సత్కరించిన యాదవ సంఘం ప్రతినిధులు

అబిడ్స్, ఏప్రిల్ 7 : ప్రజల సహకారంతో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి విజయం సాధిస్తానని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సైదాబాద్ యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అఖిల భారత యాదవ సంఘ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా అంతా కలిసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రచారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీకి మద్దతు కూడగడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అనుబంధ సంస్థల అభివృద్ధికి కృషి

బొమిరెడ్డి కృపాకర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి

చిక్కడపల్లి, ఏప్రిల్ 7 : తెలంగాణ విశ్రాంత వ్యవసాయశాఖ అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత సంయుక్త వ్యవసాయ సంచాలకు. తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం చైర్మన్ బొమిరెడ్డి కృపాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ సంస్థల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్, సంఘం ప్రధాన కర్యాదర్శి చంద్రశేఖర్, తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షుడు డక్టార్ వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శి జి.కృపాకర్‌రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సీఆర్‌బీ.స్వామి, నాయకులు పి.చంద్రశేఖర్‌రెడ్డి, జి.కృష్ణారెడ్డి, లక్మారెడ్డి, డాక్టర్ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగుల పాఠశాలకు బస్సు అందజేత

వేగేశ్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక దివ్యాంగుల పాఠశాలకు బీఎస్‌సీపీఎల్ కంపెనీ వ్యవస్థాపకుడు బొల్లినేని కృష్ణయ్య ఆదివారం ప్రత్యేక బస్సును అందజేశారు. కార్యక్రమంలో వేగేశ్న ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ వంశీ రామరాజు, చైర్‌పర్సన్ శైలజ, కార్యదర్శి రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు. – ముషీరాబాద్, ఏప్రిల్ 7

## ఉపకులాలపై మందకృష్ణ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న బైరి వెంకటేశ్

రవీంద్రభారతి, ఏప్రిల్ 7 : ఎస్సీ, ఎస్టీ ఉపకులాలపై మందకృష్ణ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని ఉపకులాల జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశ్ మోచి డిమాండ్ చేశారు. ఆర్డీఓ నుంచి కాకుండా తహసీల్దార్ నుంచి కుల, ఆదాయ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ,ఎస్టీ ఉపకులాలను కించపరిచే విధంగా మందకృష్ణ మాదిగ మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కడియం కావ్యకు వరంగల్ ఎంపీ టికెట్ కేటాయింపులో కూడా ఆయన వైఖరి సరికాదన్నారు. ఉపకులాలను అణివేసే విధంగా వ్యాఖ్యలు చేస్తే మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, నర్సింగ్ మోరె, స్వామి, శోభ, రామారావు, మహేందర్, వేణు, శంకర్, కుమార్, బాలరాజు, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం ఎంతో ప్రత్యేకమైనది

ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో ప్రత్యేకమైనదని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం రెడ్‌హిల్స్‌లోని మసీద్‌లో జరిగిన కార్యక్రమంలో రంజాన్ మాసంలో జరిగే తరావి ప్రార్థనలను వివిధ మసీదులలో విజయవంతంగా పూర్తి చేసుకున్న బాలలను ఎమ్మెల్యే సన్మానించారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 7

## ప్రజలకు సమస్యలు లేకుండా చూడాలి

ప్రజలకు రంజాన్ పండుగ సందర్భంగా సమస్యలు లేకుండా జీహెచ్‌ఎంసీ, జలమండలి, విద్యుత్, పారిశుధ్య విభాగం అధికారులు సమన్వయంగా పనిచేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. ఆదివారం టోలిచౌకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 7

## 70 రోజులకు స్వామి వివేకానందనగర్ రిలే నిరాహార దీక్ష

బాధితులకు సంఘీభావం తెలుపుతున్న వినయ్‌కుమార్

చిక్కడపల్లి, ఏప్రిల్ 7 : గాంధీనగర్ డివిజన్ శ్రీ స్వామి వివేకానందనగర్ ఇండ్లు కూల్చివేయడంతో బాధితులు చేపట్టిన నిరసన, రిలే నిరాహారదీక్ష 70వ రోజుకు చేరుకుంది. ఆదివా రం బాధితులకు బీజేపీ దళిత మోర్చా నాయకులతో కలిసి బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్ సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన దళిత మోర్చా నాయకుడు ముత్యాలుతో కలిసి మాట్లాడుతూ.. అధికారులు దళితుల ఇండ్లను కూల్చి బస్తీ వాసులను రోడ్డు పాలు చేశారని అన్నారు. బాధితులకు వెంటనే పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత మోర్చా నాయకులు నర్సింహ, భారత్, సాయికుమార్, సత్యేందర్, హనమంతు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రోధినామ సంవత్సర పురస్కారాల ప్రదానం

కళాకారులతో పసుమర్తి శేషుబాబు, జీఎస్ వాసు తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 7 : శివశక్తి కూచిపూడి ఆర్ట్ అకాడమీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కూచిపూడి నాట్యగురువు జీఎస్ వాసు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో క్రోధినామ సంవత్సర– 2024 నంది, స్వర్ణనంది పురస్కారాల ప్రదానోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యక్షగాన కంఠీరవ అవార్డు గ్రహీత డాక్టర్ పసుమర్తి శేషుబాబు, గురురత్న పురస్కార గ్రహీత చింతా శివ ఆదినారాయణ కళాకారులకు పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో కూచిపూడి నాట్యగురువులు నాగమల్లేశ్వరి, ఎస్ చికీర్ష శైలుషి, సర్వీన్ చంద్ర, ముత్యాల రవళి, కళాకారులు పాల్గొన్నారు.

## కాలుష్యం లేని పైపులను వాడాలని ప్రభుత్వానికి వినతి

వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న అధ్యక్షుడు వరప్రసాద్‌రావు, ప్రతినిధులు

రవీంద్రభారతి, ఏప్రిల్ 7 : పర్యావరణ పరిరక్షణ కోసం ఎస్‌డబ్ల్యూజీ పైపులనే వాడాలని తెలంగాణ ఎస్‌డబ్ల్యూజీ పైప్స్ మ్యానుఫాక్చరింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వరప్రసాద్‌రావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రతినిధులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. చౌకగా లభిస్తాయని కొందరు ప్లాస్టిక్ పైప్‌లను ఉపయోగిస్తున్నారని, దీనివల్ల డ్రైనేజీ, కాలుష్య నీరు భూమిలోకి పోయి భయంకరమైన జబ్బులు కొనితెచ్చుకుంటున్నామని తెలిపారు. ఎస్‌డబ్ల్యూజీ పైపులు పర్యావరణానికి అనుకూలమైన తెల్లమట్టి, సిలికాతో తయారు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా ప్లాస్టిక్ పైపలను అరికట్టి ఎస్‌డబ్ల్యూజీ పైప్‌లనే ఉపయోగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సభ్యులు భూమయ్యగుప్త, వినోద్‌రెడ్డి, మధుసూదన్, భాస్కర్‌గుప్త పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో అన్నమాచార్య, రామదాసు కీర్తనల శిక్షణ

కవాడిగూడ, ఏప్రిల్ 7: వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా ఆన్‌లైన్‌లో సంగీత క్లాసులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కేఎన్ రాజేశ్వరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నృత్య తరంగిణి ఆధ్వర్యంలో లలిత సంగీతం, అన్నమాచార్య, రామదాసు కీర్తనల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ నెల 25 నుంచి మే 31వ తేదీ వరకు తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ అందజేస్తారని పేర్కొన్నారు. దీనికి ఎలాంటి వయో పరిమితి లేదన్నారు. ఆసక్తి ఉన్నవారు 9032559938 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## వ్యవసాయ అధికారులకు వాహనాలు అందజేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వైద్యనాథ్ తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 7 : వ్యవసాయ అధికారులకు వాహన సదుపాయం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ్ డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ అధికారులకు రైతులను చైతన్యం చేయడం కోసం వివిధ గ్రామాల్లో పర్యటించాల్సి వస్తుందని దీంతో వాహనాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దీర్ఘకాలం పాటు దూర ప్రాంతాల్లో పని చేస్తున్న అధికారులు, ల్యాబుల్లో పని చేస్తున్న వారిని బదిలీ చేయాలని ఆయన ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారుల సంఘం చైర్మన్ బి. కృపాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి జి.కృపాకర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి మానస, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాధవీలతకు ప్రధాని మోదీ ప్రశంసలు

అబిడ్స్, ఏప్రిల్ 7 : హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి మాధవీలతను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించారు. శనివారం రాత్రి జాతీయ మీడియా చానల్ ద్వారా ఆప్‌కి అదాలత్ ద్వారా ఆమె అనేక అంశాలపై ఆలోచింపచేసే విధంగా ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం పట్ల ఆయన ఎక్స్ వేదిక ద్వారా అభినందించారు. ఆప్‌కి అదాలత్ అనే చర్చా కార్యక్రమం ద్వారా అభిప్రాయాలను వెల్లడించడంతో పాటు పార్టీ ప్రతిష్ఠను పెంపొందించే విధంగా నిర్మొహమాటంగా అనేక ప్రశ్నలకు సమాధానాలివ్వడం అభినందనీయమని అన్నారు.

## నాలాల్లో పూడికతీత

మెహిదీపట్నం : నానల్‌నగర్ డివిజన్ బుల్కాపూర్ నాలాలో జీహెచ్‌ఎంసీ అధికారులు పూడిక తీత పనులను ప్రారంభించా రు. ఈ పనులను కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ అలీతో కలిసి పర్యవేక్షించారు.

## సన్మానం

తెలంగాణ మత్స్యసహకార సమైక్య చైర్మన్‌గా నియమితులైన మెట్టు సాయికుమార్‌ను ఆదివారం కార్వాన్ నియోజకవర్గ సబ్జిమండి మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో హైదరాబాద్ మత్స్యసహకార సంఘం చైర్మన్ కొప్పు పద్మ, సబ్జిమండి అధ్యక్షుడు కట్టలింగం, ప్రధాన కార్యదర్శి మురారి రాంబాబు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 7

## తొమ్మిది మంది జూదగాళ్లు అరెస్టు

కవాడిగూడ, ఏప్రిల్ 7: పేకాట ఆడుతున్న 9 మందిని ఆదివారం గాంధీనగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం.. కవాడిగూడలోని ఎస్‌బీఐ కాలనీలో పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 67 వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

# ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం..

**● తెలంగాణ వైద్య మండలి సభ్యురాలు డాక్టర్ ప్రతిభాలక్ష్మి**

ర్యాలీలో పాల్గొన్న తెలంగాణ వైద్య మండలి సభ్యురాలు డాక్టర్ ప్రతిభాలక్ష్మి, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్

అబిడ్స్, ఏప్రిల్ 7 : ప్రతి పౌరునికీ ఆరోగ్యం, విద్య, శుభ్రమైన నీరు, స్వచ్ఛమైన గాలి అందినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని గాంధీ ఆసుపత్రి ప్రొఫెసర్, తెలంగాణ వైద్య మండలి సభ్యురాలు డాక్టర్ ప్రతిభాలక్ష్మి అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పూల్‌బాగ్ చమన్‌లోని జీహెచ్‌ఎంసీ గ్రౌండ్స్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ సంవత్సరం 'నా ఆరోగ్యం నా హక్కు' అనే థీమ్‌తో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ ఆరోగ్య దినం జరుపుతుందన్నారు. ఈ ర్యాలీలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆవుల భరత్ ప్రకాశ్, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధులు ఎస్. రామకృష్ణశాస్త్రి, నాయకులు బొక్క సత్యనారాయణరెడ్డి, మహిపాల్, వినయ్, శ్రీకృష్ణ, ప్రతాప్ ప్రదీప్, కాశమని శ్యామ్‌రావు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శంకరమఠంలో క్రోధినామ సంవత్సర కవి సమ్మేళనం

కవి సమ్మేళనంలో పాల్గొన్న ముఖ్య అతిథులు, ప్రముఖ కవులు

అంబర్‌పేట, ఏప్రిల్ 7: నల్లకుంటలోని శంకరమఠంలో శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని ఆదివారం జాతీయ కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. తెలుగు భాషా చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పి.బడేసాబ్ నిర్వహణలో లక్ష్య సాధన ఫౌండేషన్, కుసుమ ధర్మన్న కళాపీఠం, గోల్కొండ సాహితీ కళాసమితి, పాలడుగు నాగయ్య కళాపీఠం, దర్పణం సాహిత్య వేదిక, ప్రగతిశీల వీరశైవ సమాజం సంయుక్తాధ్వర్యంలో ఈ కవి సమ్మేళనం జరిగింది. సమ్మేళనం ప్రారంభానికి ముఖ్య అతిథిగా ఈస్ట్‌జోన్ డీసీపీ గిరిధర్‌రావు విచ్చేసి మాట్లాడారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ బాలాచారి, విశిష్ట అతిథిగా విశ్వసాహితి అధ్యక్షుడు డాక్టర్ బి.జయరాములు హాజరయ్యారు. ముగింపు సభకు ముఖ్యఅతిథిగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి విచ్చేసి మాట్లాడారు. సభాధ్యక్షులు ప్రముఖ కవి, విశ్లేషకులు శ్రీరామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ కవులు తమ కవిత్వాన్ని భావితరాలను చదివించేలా రాయడానికి ప్రాధాన్యతివ్వాలని కోరారు.

## పబ్లిక్ గార్డెన్స్‌లో ఉచిత వైద్య పరీక్షలు

అబిడ్స్, ఏప్రిల్ 7 : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో వాకర్స్‌కు ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించారు. అపోలో దవాఖాన ఆధ్వర్యంలో వైద్యులు వాకర్స్‌కు షుగర్, బీపీ, కొలెస్ట్రాల్, దంత పరీక్షలను నిర్వహించారు. ఈ ఉచిత వైద్య పరీక్షలను టీపీసీసీ కార్యదర్శి మణిలాల్ షా పర్యవేక్షించి వాకర్స్‌కు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.

# వచ్చే ఎన్నికల్లో దేశం కోసం ఓటు వేయండి..

డీడీ కాలనీలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

అంబర్‌పేట, ఏప్రిల్ 7 : వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ దేశం కోసం ఓటు వేయాలని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి కోరారు. దేశ అభివృద్ధి, సమగ్రత, సమైక్యత, దేశంలో అవినీతిని అరికట్టేందుకు, మౌలిక వసతులు పెంచేందుకు ఓటు వేయాలని విన్నవించారు. ఆదివారం బాగ్‌అంబర్‌పేట డివిజన్ డీడీ కాలనీలోని అహోబిలమఠం హాల్‌లో డీడీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ కాలనీల వాసుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కార్యక్రమంలో కిషన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికలు తెలుగు రాష్ట్రాల్లో మే 13న ఓటింగ్ జరుగనుందన్నారు. అందరూ దయచేసి ఓటింగ్‌లో పాల్గొనాలని, హైదరాబాద్‌లో పోలింగ్ 30 నుంచి 50 శాతమే జరుగుతుందని, నెలరోజుల సమయం ఉన్నందున ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పదేళ్లలో దేశంలో వచ్చిన మార్పులను గమనించి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ ఓట్ల కోసం అమలు కాని గ్యారంటీలను ఇస్తుందని ఎద్దేవా చేశారు. సమావేశంలో డీడీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.లక్ష్మీకాంత్‌రెడ్డి, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు, పి.గోవర్ధన్‌రెడ్డి, డాక్టర్ హరిచరణ్, డాక్టర్ పుట్ట పాండురంగయ్య, డాక్టర్ రాజిరెడ్డి, కరణ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఆర్.రాంరెడ్డి, చుక్కజగన్, చలమారెడ్డి, కల్యాణ్‌నాయక్, ఉమాశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి సన్మానం

రవీంద్రభారతి, ఏప్రిల్ 7 : మాల మహనాడు ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నేత వెన్న సదానందం ఆదివారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే మాలలు అభివృద్ధి చెందారని,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలి

సీడబ్ల్యూసీ పర్మినెంట్ ఇన్విటేటివ్ మెంబర్ గురుదీప్‌సింగ్ సప్పాల్‌ను టీపీసీసీ ఓబీసీ సెల్ సీనియర్ ప్రధాన కార్యదర్శి పొల్కం శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతూ పార్టీ పటిష్ఠతకు అహర్నిశలు శ్రమించిన తనకు నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆయనతో పాటు ఆలిండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కూడా వేర్వేరుగా కలిసి నామినేటెడ్ పదవుల్లో తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేయగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

– అబిడ్స్, ఏప్రిల్ 7

**PUBLIC NOTICE**

This is to inform the general public that **Ashraf Sultana** is the owner of Premises No.19-5-33/A, land admeasuring 154.25 sq.yds., situated at Nandimulaiguda, Hyderabad who acquired the same vide Registered Sale Deed No. 3276/2018 dated 10-9-2018 from Kuldeep Kaur, S.Jaswant Singh Sadana, S.Satnam Kaur, rep by Mohd. Abdul Sattar, Abdul Rafeeq, Shaik Ghouse and bearing link document No.1765/1983.

Whoever has gotany claims or rights over the above mentioned property. Please contact J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.